దళితబంధు యూనిట్ల పరిశీలన

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో దళిత బంధు పథకాల యూనిట్లను తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల సహకార అభివృద్ధి కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో వారి యొక్క జీవన ప్రమాణాలు, ఆర్థికంగా మరియు సామాజికంగా ఏ విధంగా అభివృద్ధి చెందినారో తెలుసుకోవడం జరిగింది. మొత్తం వికారాబాద్ జిల్లాలో 358 మంది లబ్ధిదారులకు ఎంపిక కాబడినారని ఈ మొత్తం దళితబంధు కుటుంబాలు వివిధ రంగాలలో యూనిట్లు తీసుకున్నారని తెలిపారు. అనంతరం దళితబంధు పథక ద్వారా స్థాపించబడిన కంప్యూటరైజ్డ్ ఎంబ్రాయిడరీ యూనిట్, రెండవది కిరాణా దుకాణమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దళితబంధు అందుకున్న పలువురు లబ్ధిదారులతో మాట్లాడి ప్రతినెల ఎంతో సంపాదిస్తున్నారు అన్ని తెలుసుకున్నారు. ఇంకా సొంత సంపాధించిన డబ్బుతో కొత్త వ్యాపార, వాహనాలు కొనుగోలు చేసి కుటుంబ ఆర్థికంగా అభివృద్ధి చెందవలసినదిగా వారిని ఆనంద్ కుమార్ ప్రోత్సహించారు.

ఇంటర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా రెండవ స్థానం

చేవెళ్ల, మే 9, ప్రభాతవార్త

మంగళవారం విడుదలైన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా రెండవ స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా రంగారెడ్డి జిల్లాలో 73 శాతం సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం 68,289 మందివిద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 50,433 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బాలురు 36149 మంది పరీక్షలు రాయగా, 25333 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 32140 మంది పరీక్షలు రాయగా, 25100 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ వోకేషనల్ మొదటి సంవత్సరంలో 3488 మంది పరీక్షలు రాయగా, 1832 మంది విద్యార్థులు పాస్ అవగా, 52 మంది విద్యార్థులు ఫేయిల్ అయ్యారు. బాలురు 1878 మంది, బాలికలు 1610 మంది పరీక్షలు రాయగా, బాలురు 671 మంది, బాలికలు 1153 మంది పాస్ అయ్యారు. ఇంటర్ రెండవ సంవత్సం పరీక్షలకు బాలురు 27601 మంది, బాలికలు 25449 మంది మొత్తం 53050 మంది పరీక్షలకుహజరు కాగా, బాలురు 19047 మంది, బాలికలు 19864 మంది మొత్తం 38911 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 18,554 మంది, బాలికలు 5585 మంది ఫెయిల్ అయ్యారు. బాలురు 69 శాతం, బాలికలు 78 శాతం, మొత్తం జిల్లాలో 73 శాతం ఉత్తుర్ణత సాదించారు.

మెరిసిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ఆమనగల్లు, మే09, ప్రభాతవార్త: ఇంటర్ ప్రథమ, ద్వితీయ వార్షిక పరీక్షలో ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 1000 మార్కులకుగాను దూసకంటి తులసీ 946మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలవగా, దొడ్డి మహేశ్ 932 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఏదుల స్నేహా 899 మార్కులు సాధించారు. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని నేనావత్ రాజేశ్వరి 470 మార్కులకు గాను 450 మార్కులు, మాన్విత 449, కేతావత్ శివ 460. సాతు కళ్యాణి 399 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరంలో 68.42శాతం, ప్రథమ సంవత్సరంలో 35.76శాతం ఉత్తీర్ణత సాధించింది. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ, అధ్యాపకబృందం ఆకుల కృష్ణయ్య, సురేష్, శ్రీదేవి, జైపాల్, వెంకటయ్య, అలివేలు, వెంకటలక్ష్మి, యాదయ్య, కరుణాకర్, మధుకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యం, కిరణ్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం : మంత్రి మల్లారెడ్డి

కీసర, మే9, ప్రభాతవార్తః

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని బేవేరో బాంక్వేట్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధినాయకత్వంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉందన్నారు. సంక్షేమ పథకాలు సాధించిన నాటి నుండి అన్న రంగాల్లో పురోగతి సాధించి ఆదర్శవంతమైన రాష్ట్రంగా తెలంగాణ రూపుదిద్దుకుందన్నారు. కేవలం మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయడమే బిజేపి పనిగా పెట్టుకుందన్నారు. తెలంగాణలో అమలు చేసి పథకాలు దేశంలో ఎక్కడా లేవని, దమ్ముంటే బిజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు చేసి చూపించాలన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలన్నారు. 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్‌కి చెత్త డంపింగ్‌యార్డును తెచ్చి నాగారం నెత్తి మీద పెట్టిందన్నారు. జహహర్‌నగర్ చెరువు నుండి భవానీనగర్ కాలనీ మీదుగా పెట్రోల్ పంపు దగ్గర ఉన్న నాలాను చెర్లపల్లి చెరువులో కలపడానికి 24 కోట్లతో కొత్తగా నాలాను నిర్మించడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని 75 సంవత్సరాలు పాలించిన ముస్లిం, క్రిష్టియన్, హిందువులకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. పదవులు అనుభవించి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దమ్మాయిగూడ అకాల వర్షాల వల్ల రోడ్లు, మురికి కాలువలు, లైట్లు దెబ్బ తినడంతో వెంటనే 15 కోట్లు నిధులు మంజూరు పనులు చేయడం జరిగిందన్నారు. జవహర్‌నగర్ చెత్త డంపింగ్ యార్డు వలన వస్తున్న దుర్వాసనకు 140 కోట్లు కేటాయించి క్యాబ్ మిషన్ పెట్టి గడ్డితో వాసన రాకుండా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, దమ్మాయిగూడ పట్టణ అధ్యక్షులు కౌకుట్ల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు సంపనబోలు స్వప్న హరిగౌడ్, పడాల అనురాధ యాదగిరిగౌడ్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, పావనిరెడ్డి, గురువెల్లి వెంకటరమణ, నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, వసుపతి రమేష్‌గౌడ్, మోర మౌనిక, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదా బేగం ఖాజామియా పాల్గొన్నారు.

దమ్మాయిగూడ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో ఎసిబి అధికారుల విచారణ

-గత గ్రామ పంచాయతీ ఇచ్చిన ఇళ్ల నిర్మాణ అనుమతులపై రికార్డుల పరిశీలన

శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో గతంలో ఉన్న తూంకుంట గ్రామ పంచాయతీ హయాంలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణ అనుమతుల విషయంపై ఎసిబి అధికారులు రికార్డులు పరిశీలించి విచారణ చేపట్టారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంను ఎసిబి అధికారులు సందర్శించారు. గతంలో ఉన్న తూంకుంట గ్రామపంచాయతీ రికార్డులను అనుమతి పత్రాలను ఎసిబి అధికారులు సవివరంగ పరిశీలించి విచారణ చేపడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో తూంకుంట గ్రామపంచాయతీకి సంబంధించి 2016-2017, 2017-2018వరకు ఇళ్ల నిర్మాణాల అనుమతుల విషయంలో సంబంధిత అధికారులు, సిబ్బందితో విచారణలో భాగంగ రికార్డులను పరిశీలిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. తూంకుంటలోని సర్వేనెంబర్లు 352, 353,354, 367, 368 గల భూముల్లో గతంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవ హయాంలో ఇళ్ల నిర్మాణాలు, అనుమతుల విషయంపై అవినీతి నిరోధకశాఖ అధికారులు విచారణ చేపట్టారు. అప్పటి రికార్డులను ఎసిబి అధికారులు క్షుణ్ణంగ పరిశీలిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. గతంలో ఉన్న నాటి తూంకుంట సర్పంచు ఎద్దు నాగేశ్‌ను కూడ ఈ ఇళ్ల అనుమతుల విషయంపై ఎసిబి అధికారులు ఆరా తీసినట్లు, ప్రశ్నించినట్లు సమాచారం. గతంలో పనిచేసిన గ్రామపంచాయతీ అప్పటి కార్యదర్శి సంజీవ హయాంలో ఇచ్చిన ఇళ్ల నిర్మాణ అనుమతులపై ప్రత్యేకంగ విచారణను కొనసాగిస్తున్నట్లు సమాచారం. నాటి గ్రామపంచాయతీ రికార్డులను ఇళ్ల అనుమతి పత్రాలను పరిశీలించి సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తూ విచారణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. తూంకుంట గ్రామపంచాయతీ గత నాలుగు సంవత్సరాల కిందట తూంకుంట మున్సిపాల్టీగ మారిన సంగతి తెలిసిందే. దీనికి ముందుగా గ్రామపంచాయతీ ఇళ్ల నిర్మాణాల అనుమతిల విషయంపై విజిలెన్సు అధికారులు కూడ విచారణ జరిపినట్లు సమాచారం. ఆ తరువాత ఎసిబి అధికారులు విచారణ చేపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎసిబి అధికారులు విచారణ కొనసాగిస్తున్న సమయంలో తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్ నాయక్ కూడ ఉన్నారు. తూంకుంట మున్సిపల్ కార్యాలయంలోనే గత గ్రామపంచాయతీ ఇళ్ల నిర్మాణాల అనుమతులకు సంబంధించి రికార్డుల పరిశీలన, విచారణ కొనసాగటం ప్రత్యేకతను చాటుకుంటుంది. మున్సిపల్ కార్యాలయ అధికారుల, సిబ్బంది ద్వారా రికార్డులను వారు పరిశీలిస్తున్నట్లు, వాటిపై విచారణ కొనసాగున్నట్లు సమాచారం.

.తూంకుంట గత గ్రామపంచాయతీ కార్యాలయంలోనే ప్రస్తుతం తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయం కొనసాగుతున్న దృశ్యం

గొర్రెలు,మేకల దొంగతానానికి పాల్పడుతున్న ముఠా అరెస్టు

-48 గొర్రెలు,రూ.2.50లక్షల నగదు స్వాధీనం
-దొంగలను రిమాండుకు తరలించిన పోలీసులు
-పక్కా వ్యూహంతో నిధితులను అరెస్టు చేసిన పోలీసులకు రివార్డు

ఇబ్రహీంపట్నం, మే 9, ప్రభాతవార్త:

తాగుడుకు బానిసై ఈజీ మని కోసం గొర్రెలు, మేకలు దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చొటు చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవికుమార్ కథనం ప్రకారం...వండర్‌లా సమీపంలో టాటాఇండికా కారులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను ప్రశ్నించగా పోంతన లేని సమాదానం చెప్పారు. వారిని విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. షేక్ ఇక్బాల్(26), షేక్ జాఫర్(26)సయ్యద్ అహ్మద్(33), మహ్మద్ గౌస్(23), షేక్ అమీర్ (20) వీరందరు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. వీరందరు నగరంలోని బాలాపూర్‌కు చెందిన వారు, ఆటో డ్రైవర్లుగా పని చేస్తుంటారు. మద్యం మత్తుకు బానిసలై గొర్రెలను, మేకలను దొంగలించి డబ్బు సంపారించాలని నిర్ణయించి కారు నెంబర్ ప్లేట్ తొలగించి, సిసి కెమరాలకు చిక్కకుండ దొంగతనాలు చేసేవారి వివరించారు. ఒకే సారి ఏడు, ఎనిమిది గొర్రెలను, మేకలను దొంగలించి వాటిని విక్రయించి డబ్బు సంపాదించేవారు. ఆదిభట్ల అబ్దుల్లాపూర్మెట్, పహాడిషరీఫ్, కందుకూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. రాచకొండ పరిధిలో ఇప్పటికే అనేక దొంగతనాలకు పాల్పడారు. ఆదిభట్ల అబ్దుల్లాపూర్మెట్, పహాడిషరీఫ్, కొత్తుర్ పోలీస్ స్టేష్లల్లో ఇప్పటికే 10కేసులు నమోదయ్యాయి నిందితులుగా ఉన్నరన్నారు. గతంలో ఈ ముఠా పార్కింగ్ చేసి ఉన్న కార్లు, లారీలు, తదితర వాహనాల్లో డిజీల్ దొంగతం చేసేవారు. స్వాధినం చేసుకున్న 48 మేకలు, గొర్రెలు సుమారు రూ.4.50లక్షల విలువ ఉంటుందని చెప్పారు. ఐదుగురు నిందితుల్లో షేక్ అమీర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులకు రివార్డు...

మేకలు, గొర్రెలు దోంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచిక్యంగా పట్టుకొని నగదు, మేకలు, గొర్రెలను రీకవరి చేసినందుకు గాను ఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ గిరి, కానిస్టేబుల్ ప్రసాద్, శివచంద్ర, ఉపేందర్‌రెడ్డి, వెంకన్నలకు రివార్డులను అందజేశారు. వారి సేవలను గుర్తించి అభినదించారు.

ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్‌లకు రివార్డు అంజేస్తున్న సిఐ రవికుమార్

సిఎం కెసిఆర్ పాలనలోనే రైతు సంక్షేమం

-ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

కడ్తాల్, మే 09 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ చేయూతతో రాష్ట్రంలో రైతులు కష్టాల నుంచి వైదొలగి సాగు విస్తీర్ణం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం డిసిసిబి డైరెక్టర్ పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్, జడ్పీటిసి దశరథ్‌నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రైతు సంక్షేమ కార్యక్రమాల అమలులో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం ప్రమాదభీమా, సకాలంలో ఎరువులు, విత్తనాలు అందిస్తున్న ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ సత్యం, టిఆర్ఎస్ అధ్యక్షులు కంబాల పరమేష్, సర్పంచ్‌లు యాదయ్య, సుగుణ, సాయిలు, భారతమ్మ, నరసింహగౌడ్, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఉపసర్పంచ్ వినోద్‌కుమార్, డైరెక్టర్లు వెంకటిరెడ్డి, వెంకటేష్, టిఆర్ఎస్ అధ్యక్షులు రాజు, నాయకులు జంగయ్య, మహేష్, మహెందర్, బావోజీ, సాబీర్, అంజయ్య, సత్తయ్య, నరసింహ, శ్రీను, జంగయ్య, సతీష్, పిఎసిఎస్‌సిబ్బంది దేవేందర్, పద్మాకర్, ఏఓ అభిలాష్ రైతులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

పోలీస్ కానిస్టేబుల్‌ల బదిలీలు

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పోలీస్ సిబ్బంది సాధారణ బదిలీలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పోలీస్ స్టేషన్‌లలో తమ పదవీ కాలం పూర్తి చేసుకున్న 37 మంది పోలీస్ కానిస్టేబుల్‌లను కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి ఇతర పోలీస్ స్టేషన్‌లకు బదిలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ...సిబ్బందికి కౌన్సిలింగ్ నిర్వహించి వారికి పోస్టింగ్‌లు ఇవ్వడం జరిగింది. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి ఒత్తిడి ,ఇతర ఇబ్బందులు లేనప్పుడే తమ కర్యవ్యాన్ని పూర్తిగా నిర్వహిస్తారు. కావున జిల్లాలో పోలీస్ అధికారులకు మరియు సిబ్బంది యొక్క ఒత్తిడి ఇబ్బందులు తగ్గించుటకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి పోస్టింగ్‌లు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. కావున పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు తమ వంతు సేవ చేసి జిల్లాకు మంచి పేరు తెవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్ ,ఏఓ వందన, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో మేడ్చల్ జిల్లా ప్రథమ స్థానం

-ఇంటర్ సెకండ్ ఇయర్‌లో మేడ్చల్ జిల్లా తృతీయ స్థానం

-ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 9, ప్రభాతవార్త

ఇంటర్ ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లా ప్రథమ స్థానంను దక్కించుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు ఉత్తీర్ణతలో రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ఇంటర్‌మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్స్ ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఫలితాలను ప్రకటించటం జరిగింది. ఈ ఫలితాల్లో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా 2023 మార్చిలో జరిగిన పరీక్షల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంను మేడ్చల్ జిల్లా దక్కించుకుంది. అదే విధంగ ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా తృతీయ స్థానంను దక్కించుకుంది. జిల్లాలో ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 75శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లోనూ 75శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 62,553మంది హాజరు అయ్యారు. వీరిలో 47,474మంది (75శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సులో 1465మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 713మంది (48శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 50,821మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 38,446మంది (75శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్ కోర్సులో 929 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 642మంది (69శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫలితాల్లో బాలురు 72శాతం మంది ఉత్తీర్ణులు కాగా, బాలికలు 79శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాకు సంబంధించి ఇంటర్ ఫలితాలను మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఇంటర్ అధికారి కిషన్ వివరాలను తెలియజేశారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

-చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి డిమాండ్

చేవెళ్ల, మే 9, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను ప్రభుత్వం వేంటనే పర్మినేంట్ చేయాలని చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి డిమాండ్ డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు చేవెళ్ళ మండల బిజెపి శాఖ మద్దతు పలికి మంగళవారం దర్నాలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఉద్యోగాలను న్యాయబద్ధంగా పర్మినేంట్ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం బేదిరింపులకు పాల్పడలం సరికాదన్నారు. గతంలో సిఎం కిసిఆర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినేంట్ చేస్తామని హమి ఇచ్చి నేరవేర్చడంలేదన్నారు. ఏడు రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మేల చేస్తున్న ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్ద ఎత్తున అందోళన చేస్తామన్నారు. కార్యదర్శుల సమస్యలను తీర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, కార్యదర్శులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపిడిఓ కార్యలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు మద్దతు పలికిన చేవెళ్ల మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

ఎక్లాస్‌ఖాన్‌పేటలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు

- హాజరైన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రజలు

కళ్యాణోత్సవం జరిపిస్తున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

షాద్‌నగర్, మే 9, (ప్రభాతవార్త) : షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు మంగళవారం ఎంతో వైభవంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సొంత గ్రామమైన ఎక్లాస్‌ఖాన్‌పేటలో నిర్వహించిన స్వామి వార్షికోత్సవ ఉత్సవాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అంగరంగవైభవంగా ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా స్వామి వారి హోమంలో ఎమ్మెల్యే, కేశంపేట ఎంపీపీ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన స్వామి వార్షికోత్సవాలకు నియోజకవర్గంలోని చౌదరిగూడ, కొందుర్గు, ఫరూఖ్‌నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట మండలాల్లో వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తజనం తరలి వచ్చారు. అదేవిధంగా అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పూజ కార్యక్రమాల అనంతరం పూజారులు భక్తులకు తీర్థప్రసాధాలు అందజేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన గాన కచేరీలో భక్తులు భక్తిలో లీనమైపోయి గోవిందనామ స్మరణలతో దేవాలయ ప్రాంగణమంతా మారుమ్రోగిపోయింది. అనంతరం స్వామి వారి కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకారా సంఘం ఛైర్మన్ రాజావర్ధప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీఅభయాంజనేయస్వామి, ధ్వజస్థంభం ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు

శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త

లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో నూతనంగ నిర్మించిన ఆలయంలో శ్రీఅభయాంజనేయస్వామి, ముందు ధ్వజస్థంభం ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు ప్రారంభమైనాయి. మంగళవారం శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి, ధ్వజ స్థంభం ప్రతిష్టల సందర్భంగ మూడు రోజుల పాటు జరిగే పూజలు నిర్వహిస్తున్నారు. నూతన ఆలయ నిర్మాణం నిర్వాహకులు మందాటి దీప-మధుమోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రతిష్టాపన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ నెల 11న ప్రత్యేకంగ గురువారం రోజున శ్రీఅభయాంజనేయస్వామి, ధ్వజస్థంభం ప్రతిష్ట కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. 11న జరిగే ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

.లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో శ్రీఅభయాంజనేయస్వామి, ధ్వజస్థంభం ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

నేడు హకీంపేట్, సింగాయిపల్లి గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి పర్యటన

-బస్తీదావాఖానా, ఓపెన్‌జిమ్, సిసి రోడ్డుల ప్రారంభోత్సవం

-చాకలి ఐలమ్మ నూతన విగ్రహా ఆవిష్కరణ: చైర్మన్

శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త

హకీంపేట్, సింగాయిపల్లి గ్రామాల్లో (8,9 వార్డులు) బుధవారం ఉదయం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించటానికి రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేస్తున్నట్లు తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు తెలిపారు. మంగళవారం ఈ విషయాన్ని ఆయన వివరించారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 8,9వ వార్డులు సింగాయిపల్లి, హకీంపేట్ గ్రామాల్లో మంత్రి మల్లారెడ్డి పర్యటిస్తున్నట్లు వివరించారు. ఉదయం 9గంటలకు బస్తీదావాఖానాను, ఓపెన్ జిమ్, సిసి రోడ్లను ఆయన ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, కోఆ

ఎంపి నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

కరీంగూడ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్

కీసర,మే9,ప్రభాతవార్తః

ఎంపి నిధులతో కరీంగూడ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్ కుమార్ అన్నారు.మంగళవారం ఎంపి నిధులు 5 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న 10 నెలల్లో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి పాలక వర్గం ఎంతో సహకరిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడపట్ల గోపాల్‌రెడ్డి,వార్డు సభ్యులు ఉమా క్రిష్ణారెడ్డి,దేశం పరమేష్‌గౌడ్,బొల్లి శ్రీను,దాసరి విలాసిని రవీందర్‌రెడ్డి,కందాడి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనం,తదితరులు

శామీర్‌పేట, మే 9, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. దీనిలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆ తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో ప్రతి మంగళవారం దాతల చేయూతతో అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ, గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మంగళవారం రోజున దేశం మురళీగౌడ్-నాగలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో శామీర్‌పేట గ్రామం వారితో పాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు. ప్రతి మంగళవారం శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంకు వస్తున్న భక్తుల సంఖ్య కూడ గణనీయంగ పెరుగుతంది.

పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ రాజునాయక్, ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి

యాచారం, మే 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పగిల్ల లక్ష్మమ్మ, యాదయ్య దంపతుల కుమార్తె మమత వివాహానికి మాజీ సర్పంచ్ రాజునాయక్ రూ. 20 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల వివాహం ఏ కుటుంబానికి భారం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రతి ఆడపడుచు వివాహానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం మమత కుటుంబ సభ్యులు సహాయం చేసిన రాజునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్‌రెడ్డి, పగిల్ల సత్తయ్య, పగిల్ల లక్ష్మణ్, పగిల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ కానుక అందజేసిన ఎంపిటిసి

వివాహ కానుకను అందజేస్తున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్

యాచారం, మే 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామానికి చెందిన రమావత్ లలిత,దేవుజీల కుమార్తె స్వాతి వివాహం సందర్భంగా వారు ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్‌కు ఆహ్వానం అందజేయగా మంగళవారం ఎంపిటిసి దంపతులు స్వాతి వివాహం సందర్భంగా 100 కెజిల బియ్యం, పట్టు చీరెను వారికి అందజేశారు. తాను స్వాతిని సోదరిగా భావించి అన్నలాగా భాద్యత తీసుకుని వివాహ కానుకను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కదారి యాదయ్య, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పటాన్ అఖిల్‌ఖాన్, గ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు రమావత్ రాధిక, కాంగ్రెస్ నాయకులు గ్యార భిక్షపతి, యాదయ్య, సపావత్ రమేష్, రమావత్ పంతు పాల్గొన్నారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

మొయినాబాద్, మే, 9, ప్రభాతవార్త :

ఉరివేసుకోని ఓ మహిళ బలన్మరణం చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, ఎస్ఐ ప్రణేయ్‌తేజ్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో అల్లపూరం సుజాత (40) వృత్తి గృహిణి, స్వస్థలము పర్వత్‌పల్లి, గ్రామం, బషిరాబాద్ మండలం, వికారాబాద్ జిల్లాకు చెందినవారు, సుజాతను అదేగ్రామానికి చెందిన నరసింహారెడ్డి (45) వృత్తి అగ్రికల్చర్, కు 2002 సంవత్సరంలో సుజాతను ఇచ్చి వివాహం జరిపించారు, బ్రతుకుదెరువు కోసం గత 4 నెలల క్రితం మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికి వచ్చి అద్దెకుంటు జీవణం కోనసాగిస్తున్నారు, తేది, 8,5,2023 ఉదయం 6 గంటల సమయంలో అద్దెగదిలోనే రాడ్డుకు ఉరివేసుకోని చనిపోయింది, మృతురాలి తండ్రి, చల్ల క్రిష్ణ రెడ్డి, ఇచ్చిన పిర్యాదు తన కూతురు, సుజాత వారి భర్త వివాహం తరువాత కోన్ని రోజులు మంచిగాను ఉన్నారని, గత కోన్ని రోజుల నుండి డబ్బుల కోసం తన భర్త అయిన నిర్సింహ రెడ్డి, నా కూతురును మానసికంగా వేధిస్తున్నాడని చెప్పినట్లు తెలిపారు, నా కుతూరు మరణం పట్ల తన అల్లుడైన నర్సింహ రెడ్డి పై అనుమానం ఉన్నట్లు ఇచ్చిన పిర్యాదు పై పోలీసులు కేసు నమోదుచేసుకోని దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

అన్నదాతలకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కొడంగల్,మే 9ప్రభాతవార్త

రైతులకు పంట సాగులో పెట్టుబడులతో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తు అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం కొడంగల్ మార్కెట్‌యార్డుతో పాటు మండల పరిధిలోని అంగడిరైచూర్,చిట్లపల్లి,చిన్ననందిగామ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతు దేశంలో ఏక్కడా లేని విధంగా తెలంగాణాలో రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ ఓ రైతుబిడ్డగా వారికి అనేక పథకాలను అందిస్తు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తు పంటల సాగులో రైతుల ఇబ్బందులను తొలగించాలనే సదుద్దేశ్యంతో పెట్టుబడి సహాయంగా రైతుబంధు పథకం కింద ఎకరాకు రూ.5వేలు చోప్పున సంవత్సరానికి రూ.10వేలు అందిస్తు ఆదుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు.అంతేగాక ప్రమాదవశాత్తు రైతులు చనిపోతే వారి కుటుంబాలు రోడ్డున పడకుండా రైతుభీమా కింద రూ.5లక్షలు అందించడం జరుగుతుందన్నారు.మరోపక్క ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించి మోసపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులు విక్రయించి ధాన్యానికి సంబందించిన డబ్బులను వారం రోజుల్లో నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు.రైతులు తాము పండించిన ధాన్యాన్ని బయట మర్కెట్‌లో దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించాలన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,మార్కెట్ కమిటీ వైస్‌చెర్మేన్ ఆర్.వాణీశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,గోడల రాంరెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్‌లు గోవిందు,సయ్యద్ అంజద్, సాయిలులతో పాటు బీఆర్ఎస్ నాయకులు సిద్దిలింగప్ప,దత్తురెడ్డి, శంకర్‌బాబు,బాకారం అరుణ్‌కుమార్,కోట్లయాదగిరి,మాజీ జడ్పీటీసీ పకీరప్ప,టీటీ.రామునాయక్,మహెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ మార్కెట్‌యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

జెపిఎస్, ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెపై డైలామా?

-ఎంత మంది విధుల్లో చేరటానికి ముందుకు వచ్చారనేది తేలని వైనం..?
-12 రోజుల నుంచి కొనసాగుతున్న సమ్మె
-ప్రభుత్వం డెడ్ లైన్ విధించటంతో అయోమయంలో..టెన్షన్.. టెన్షన్‌లో కార్యదర్శులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 9, ప్రభాతవార్త

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గత 12రోజుల నుంచి సమ్మెలో కొనసాగుతున్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జూనియర్,ఓపిఎస్ పంచాయతీల కార్యదర్శులు సమ్మెను కొనసాగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సాయంత్రం 5గంటల లోపు విధులలో చేరాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వటం జరిగింది. దీంతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మెలో పాల్గొంటున్న వారిలో సుమారు 15మంది వరకు జెపిఎస్,ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులను చర్చించటానికి పిలిచినట్లు, జిల్లా అధికారులు వారిని సమ్మెను విరమించుకోవాలని సూచించినట్లు, విధుల్లో చేరాలని చర్చించినట్లు సమాచారం. మిగతా వారు యధావిధిగా సమ్మెలోనే ఉంటూ కలెక్టరేట్ ముందు బైఠాయించటం జరిగింది. అయితే దీనికి 33మందిలో ఎంత మంది స్పందించారు.ఎంత మంది విధుల్లో చేరటానికి ముందుకు వచ్చారన్న విషయంపై సందిగ్ధత కొనసాగింది. కొందరు విధుల్లో చేరటానికి ముందుకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా అధికారుల నుంచి ఈ విషయంపై స్పష్టత రాలేదు. బుధవారం ఉదయం వరకు ఈ విషయం ఓ కొలిక్కి రావచ్చని జిల్లా అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. మేడ్చల్ జిల్లాకు సంబంధించి 33మంది జూనియర్, ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులు ఉండి గత 12రోజుల నుంచి సమ్మెలో పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జెపిఎస్,ఓపిఎస్‌ల వెంటనే విధుల్లో చేరాలని అధికారుల నుంచి వత్తిడి వస్తుందని వివరించారు. అయితే రాష్ట్ర నాయకుల నుంచి ఏ సమాచారం వస్తుందన్న విషయంపై వారు వేచి ఉన్నట్లు సమాచారం. న్యాయమైన తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని, నాలుగు సంవత్సరాల పాటు విధులు నిర్వహించినట్లు, కాలపరిమితి కూడ దాటినా రెగ్యులర్ చేయకపోవటం అన్యాయమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. బుధవారం నుంచి ఈ సమ్మెను కొనసాగించాలా..లేక విధుల్లో చేరాలా అనేది తేలనుంది.

అవినీతి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి

యాచారం, మే 9 ప్రభాతవార్త

దళితబంధు పథకంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు యాచారం మండల కేంద్రంలో సిద్దాపురం శ్రీకాంత్, మూలి మహేష్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం ఆరవ రోజుకు చేరింది. ఈ దీక్షలకు రంగారెడ్డి జిల్లా కోకన్వీనర్ పోతుగంటి కృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ జాతీయ సంపదను దుర్వినియోగపరుస్తూ అవినీతికి పాల్పడుతున్న ప్రజాప్రతినిధులను ఎట్టి పరిస్థితుల్లో క్షమించకుండా వారిపై దేశద్రోహ చట్టం కింద కేసు పెట్టి జైలులో బంధించాలన్నారు. దేశ ప్రజల శ్రమను దోచుకుంటూ కోట్ల అవినీతికి పాల్పడుతూ ప్రజల ఓట్లను కొల్లగొట్టే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను వచ్చే ఎన్నికల్లో అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ ఉద్యమనేత కొంగరి లింగం దీక్షకు తన మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మందలింగం, కందికంటి ఆనంద్, మస్కు మహేందర్, బోడ కృష్ణ, ఎండి సలీం, కంబాలపల్లి సోమయ్య, కందుకూరి నాగరాజు, జైతారం వినోద్, కందికంటి అజయ్, ముచ్చర్ల నందు, కందుకూరి సాయిరాం, యంజాల తిరుమల్‌రెడ్డి, లక్ష్మణ్, వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ గొల్లపల్లి లలిత జంగయ్యగౌడ్, మహ్మద్ పాషా, మస్కు మహేందర్, ఎలిమినేటి ఆనంద్, రజక సంఘం అధ్యక్షులు దశరథ, మస్కు యాదయ్య, జంగయ్య పాల్గొన్నారు.

నిరసన దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు

తెగిపడిన విద్యుత్ వైరు తగిలి మూగజీవాలు బలి

-సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదు
-బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

విద్యుత్ షాక్‌కు మృతిచెందిన పశువులు

పెద్దేముల్, మే 9, ప్రభాతవార్త:

వ్యవసాయ పొలంలో కరెంటు వైరు తెగి పడి పొలంలో మేస్తున్న పశువులకు విద్యుత్ షాక్ తగలడంతో మూగజీవాలు బలి అయిన సంఘటన పెద్దేముల్ మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం జైరాంతాండా (తట్టెపల్లి)కు చెందిన కిషన్ రాథోడ్‌కు చెందిన దూడ, బనావత్ సింగ్‌కు చెందిన ఆవు సోమవారం ఉదయం మేత మేపడానికి పొలముకు వెళ్ళాడు, మద్యాహ్నం వరకు పొలము వద్దనే ఉండి భోజనము కోసం ఇంటికి వచ్చాడు. సాయంత్రం అయిన ఎద్దు, ఆవు ఇంటికి తిరిగిరాలేదు. పోలాల వద్దకు వెతికిన, ఇతరులకు అడిగిన ఆచూకి లభించలేదు. మంగళవారం ఉదయం వ్యవసాయ పొలాల వద్దకు వెళ్ళి చూడగా చమిలి బాయి పొలంలో తెగిన కరెంటు వైరుకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. మృతిచెందిన పశువుల విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధితులు తెలిపారు. ఇట్టి విషయాన్ని సర్పంచ్‌కు విన్నవించగా ఆమే కుమారుడు జైరామ్ నాయక్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన వారు పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యుత్ అధికారుల నిర్లక్షం వల్లే మూగజీవాలు బలైనాయని ఆందోళన వ్యక్తంచేశారు. భాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏయూలో సహజబాష ప్రక్రియపై శిక్షణ

ఏయూలో అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న డీన్ విజయ్‌కుమార్, మల్లికార్జున్‌రెడ్డి

ఘట్‌కేసర్, మే 9, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరుగుతున్న శిక్షణ అధ్యాపకులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. డీన్లు డాక్టర్ వి.విజయ్‌కుమార్, డాక్టర్ ఎ.మల్లికార్జున్‌రెడ్డిలు హాజరై ప్రసంగించారు. ప్రొఫెసర్ కృష్ణాఆనంద్ రిసోర్స్ వ్యక్తిగా వ్యవహరించి సహజబాష ప్రక్రియను భోధించారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా అద్బుల్‌అహాద్ వ్యవహరించారు. కార్యక్రమ సంచాలకురాలిగా ఎం.మాధవి ఉండగా వివిధ విభాగాల నుంచి పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జడ్పీ చైర్‌పర్సన్

చౌటకూరు, మే 9, ప్రభాతవార్త: మండలంలోని వెండికాల్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ జాతరలో అందోల్ శాసనసభ్యులు చంటి క్రాంతికిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం జాతరకు చేరుకున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్‌ను నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అర్చకులు వేద మంత్రాలు వల్లి స్తుండగా జడ్పీచైర్మన్, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్య క్షులు వీరేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు దర్శన్ రెడ్డి, మాణిక్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.

12 నుంచి ఎల్లమ్మ ఆలయంలో ఉత్సవాలు

-ఎల్లమ్మ దేవత, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

చౌటకూరు, మే 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిం చిన ఆలయంలో ఈ నెల 12వ తేదీ నుంచి ఎల్లమ్మ దేవతా, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గౌడ గీత పారిశ్రామిక సహ కార సంఘం బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 12న ఉదయం 6 గంటలకు దేవతా వగ్రహ ఊరేగింపు, 10 గంటలకు గణపతి పూజ, పుణ్యావాన, అఖండ దీపారాధన, ఋత్విక్ వరుణి, ముఖ్య దేవతా కలశ స్థాపన, సాయంత్రం 5 గంటలకు గణపతి హోమం, జలాధివాసం, హారతి, మంత్ర పుష్పము, భక్తులకు తీర్థప్రసాద వితరణ, 13న మంటప దేవత పూజలు, మూల మంత్ర హవనం, సాయంత్రం 5 గంటలకు ధాన్యాధివాసం, శయ్యా దివాసం, ఫలపుష్ప హిరణ్యాధివాసం, హారతి, మంత్ర పుష్పము, భక్తులకు తీర్థప్రసాద వితరణ, 14న మంటప దేవతా పూజలు, గర్తన్యాసం, యంత్ర స్థాపన, ఉదయం 9.32 నిమిషాలకు విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్థంభ ప్రతి ష్టాపన, ప్రాణ్య ప్రతిష్ఠా, నేత్రోన్మిలనము, కుంభం, బలి, పూర్ణాహుతి, ఆశీర్వాదం, 15న గంగకు పోవుట, 16న కళ్యాణం, అమ్మవారికి బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

హద్నూర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

న్యాల్‌కల్, మే 9, ప్రభాతవార్త: మండలంలోని హద్నూర్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ వీరమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి మాతం శెట్టి రాజ్‌కుమార్, వార్డు సభ్యులు సంగారెడ్డి, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వైద్యులు డాక్టర్ మైక్ ఫ్రాన్స్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మిర్జాపూర్(బి) ప్రాథమి క ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నృపున్ చక్రవర్తి శిబిరాన్ని పరిశీ లించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఆలయాభివృద్ధికి రూ. 25 వేల విరాళం

సదాశివపేట, మే 9, ప్రభాతవార్త: కంది మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో కొనసాగుతున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో పిఎంఆర్ ఫౌండేషన్ యువసేన నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు సూచనల మేరకు ఫౌండేషన్ యువ సేన నాయకులతో ఆలయ అభివృద్ధికి 25 వేల రూపాయల విరాళాన్ని అందచేశారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

చిన్నశంకరంపేట, మే9, ప్రభాతవార్త: కంటి వెలుగు శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని భారాస పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. గవ్వలపల్లి తండాలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కంటి వెలుగు శిబిరాలలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, అవసరమైనవారికి శస్త్రచికిత్సలుచేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవిణ్, సర్పంచి గోపాల్‌నాయక్ తదితరులున్నారు.

వినియోగదారులకు మెరుగైన సమర్థతను అందిస్తుంది

శామీర్‌పేట మే9,ప్రభాతవార్త : అతిపెద్ద తయారీదారు అయిన క్యాటర్ పిల్లర్ మరియు సుదీర్ఘకాలంగా క్యాట డీలరుగా ఉన్న జీమ్‌కో తమ తర్వాతి తరం యొక్క క్యాట్ లార్జ్ హైడ్రాలిక్ ఎక్స్కవేటర్ల యొక్క అత్యాధునిక శ్రేణిని ప్రదర్శించి చూపుటకు మే 8వ తేదిన హైదరాబాద్ లోని జిఎంఆర్ ప్రాంగణంలో ఒక రోజు కార్యశాలను చేసుకోవడంలో ఈ కార్యక్రమం కస్టమర్లకు తోడ్పడింది.374 మరియు 395 ఎక్స్కవేటర్లతో పాటుగా ఇటీవలనే ప్రారంభించబడిన క్యాట్ 350 ఎక్కవేటర్ ఈ కార్యక్రమంలో ప్రదర్శించబడ్డాయి.కస్టమర్ల అవసరాలను తీర్చడానికి మెరుగైన వ్యయ సమర్థతను అందించి,భద్రతను పెంచి అనుకూలీకృత మైన ఫీచర్లను అందజేయడానికి సహాయపడగలిగిన అత్యుత్తమ శ్రేణి సాంకేతిక పరిజ్ఞానముతో ఈ ఉత్పత్తులు సమృద్ధం చేయబడ్డాయని వెల్లడించింది.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

-చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలుపు

దేవునిఎర్రవల్లిలో కంటి వెలుగును ప్రారంభిస్తున్న చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి

చేవెళ్ళ మే 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజల కోసం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలిపునిచ్చారు. మంగళవారం చేవెళ్ల మండలం దేవునిఎర్రవల్లి గ్రామంలో కంటి వెలుగు రెండవ విడుత కార్యక్రమాన్ని చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంబీంచారు. ఈ సందర్భంగా చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ముందు చూపుతో ప్రజలందరికి కంటి జబ్బులకు ఉచితంగా చికిత్సలు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. కంటి వెలుగు కింది మొదటి విడతలో అనేక మంది పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలను అందజేశామన్నారు. ప్రజలు ఎవరూ కూడ కంటి జబ్బులతో బాదపడకుడదని, ఉచితంగా చికిత్సలు, మందులను అందజేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకంను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, సర్పంచ్ మానిక్యరెడ్డి, నాయకులు మాసన్నగారి మాణిక్యరెడ్డి అప్తాల్‌మోలోజిస్ట్ డాక్టర్ సంగీత, డాక్టర్ అబ్దుల్ అతిక్, డిఇఓ శివరాజు, ఎఎన్ఎం సత్యమ్మ, అశా వర్కర్‌లు లక్ష్మి, మాలతీ, ప్రమీలా, గీతీ పాల్గొన్నారు.

జక్కెపల్లి అభివృద్ధికి సహకరిస్తున్న ఆర్‌బిఎల్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

యాలాల మండలం జక్కెపల్లి గ్రామానికి ఆర్‌బిఎల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సంపూర్ణ అభివృద్ధికి సహకరిస్తున్నా గ్రామంలో కొంత మంది అడ్డుపడటం శోచనీయమని బిఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు మల్లేష్‌యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గత 13ఏళ్ళుగా జక్కెపల్లి గ్రామానికి వివిధ విభాగాల అభివృద్ధికి కంపెనీ యాజమాన్యం నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఇటీవల రూ.7లక్షలతో మంచినీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. దానివల్ల గ్రామానికి స్వచ్ఛమైన మంచినీరు సరఫరా జరుగుతుందని గుర్తు చేశారు. విద్యాభివృద్ధికి కూడా ఆర్‌బిఎల్ యాజమాన్యం సహకారం అందించేందుకు ముందుకు వచ్చినా గ్రామంలో కొంత మంది వ్యక్తులు అడ్డుపడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇకపై ఇలాంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మల్లేష్ తెలిపారు. ఆర్‌బిఎల్ సిఈఓ శ్రీనివాస్‌రెడ్డి మంచి వ్యక్తిత్వం గలవారని, అలాంటి సేవా తత్పరునిద్వార గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన గుర్తు చేశారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మేల్యే

బొంరాస్‌పేట్,మే9,ప్రభాతవార్త ః

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ

హరితశోభితం చేసి...మానవాళిని కాపాడదాం

-మొక్కలకు నీళ్లుపోసిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

నందిగామలో మొక్కలకు నీళ్లు పోస్తున్న సర్పంచ్ తదితరులు

నందిగామ మే10,ప్రభాతవార్త :

పచ్చధనంతో కూడిన ప్రాణవాయువునిచ్చే మొక్కలను సంరక్షించి మానవ ,జంతుజాలాన్ని కాపాడుదామని నందిగామ సర్పంచ్,జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు.నందిగామ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడినడ సర్పంచ్లు,ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులతో కలిసి శ్రమధానం చేశారు.గత ఏడాదిలో హరితహారం కార్యక్రమంలో భాగంగా షాద్నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ నాటిన మొక్కలను పాదులు తీసి నీళ్లు పోశారు.ఎమ్మెల్యే ఆశీస్సులతో నందిగామను హరిత శోభితం చేసి నందన వనంలా తీర్చిదిద్దుతామన్నారు.పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పెట్టుకొని వేసవి కాలంలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తాండ్ర గోపాల్ రెడ్డి,అడ్వకేట్ విక్రం శర్మ,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,సర్పంచ్లు జెట్టావత్ రాజు నాయక్ ,జెట్టకుమార్,ఎనుగొండ రమేష్ గౌడ్,చంద్రారెడ్డి,గొవిందు అశోక్,స్వామి,షాద్నగర్ ఎఎంసి డైరెక్టర్ విస్లావత్ గోపాల్,నాయకులు కిషన్ నాయక్ ,గోవు నర్సింలు యాదవ్,ఆవుల ఆంజనేయులు,నేరెళ్ల బాల్ రెడ్డి,తుప్పుడు నర్సింలు,ఈశ్వర్,రియాజ్,కోర్న నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

జిల్లెడు చౌదరిగూడ, మే 10,(ప్రభాతవార్త):

గ్రామ స్థాయిలో పని చేస్తున్న వీఆర్ఏల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరుతు బుదవారం వీఆర్ఏలు తహసీల్దారు విజయ్ కుమార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని వారు పెర్కొన్నారు. గ్రామాల్లోనే ఉంటు తమ విధులు సమయస్ఫూర్తితో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పనులు చేస్తున్నప్పటికి తమ సమస్యలను పరిష్కరించడం లేదని వారు తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలలో వీఆర్ఎలు రామస్వామి, రాజు, ధశరథం, లక్ష్మినారాయణ, తదితరులు ఉన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి మే10,ప్రభాతవార్త :

సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావ్పేట గ్రామానికి చెందిన మంజులకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరైన 24వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును వారి భర్త శంకరప్పకి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకట్రావు పేట సర్పంచ్ కంచె హైమావతి రమేష్,చౌదర్పల్లి సర్పంచ్ చంద్రయ్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో చీఫ్ మినిస్టర్ కప్

తలకొండపల్లి మే10,ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆదేశానుసారం చీఫ్ మినిస్టర్ కప్ -2023 మండల స్థాయి క్రీడా పోటీలు ఈనెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడతాయని ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పోటీలలో పాల్గొనే వారి వయస్సు 15 నుండి 36 సంవత్సరాలలోపు యువతి యువకులు పాల్గొనవచ్చుని ఈ పోటీలలో అథ్లెటిక్స్ 100మిటర్ల,400 మీటర్ల,కబడ్డి ,ఖో ఖో ,వాలీబాల్ యువతి,యువకులకు వేరు వేరుగా నిర్వహిస్తామని ఫుట్బాల్ పురుషులకు మాత్రమేనని ఈ కమిటీకి చైర్మన్ గా ఎంపిపి,కన్వినర్గా ఎంపిడిఓ సభ్యులు జడ్పిటిసి,ఎంఆర్ఓ, ఎంఈఓ ,జిహెచ్ఎసి,పిడి,పెట్స్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉంటారని అన్నారు.మండల స్థాయిలో జరిగే చీఫ్ మినిస్టర్ కప్ '2023 క్రీడలలో యువతి ,యువకులు అధిఖ సంఖ్యలో పాల్గొనే విధంగా వారి ప్రోత్సహించాలని తెలిపారు.15వ తేది ఉదయం 9గంటలలోపు ఎంట్రి ఇచ్చిన టీంలకు మాత్రమే ఆడుటకు అవకాశం ఉంటుందని ఆసక్తిగల క్రీడాకారులు మీ ఊరు పేరు పైన మీ జట్టును నమోదు చేసుకోగలరని మండలంలోని జడ్పిహెచ్ఎస్ గ్రౌండ్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని మరింత సమాచారం కోసం మల్లేష్ పిఈటి ఖానాపూర్ 9652094142,పాండు పిఈటి జడ్పిహెచ్ఎస్ చంద్రదన -9505145292 రఘుమారెడ్డి పిడి జడ్పిహెచ్ఎస్ తలకొండపల్లిలను సంప్రదించాలని పేర్కొన్నారు.

కందుకూరు మండలంలో

10 వతరగతి పరీక్షలలో ఉత్తీర్ణత 67 శాతం నమోదు

కందుకూరు, మే 10, ప్రభాతవార్త: కందుకూరు మండలంలో ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల ఉత్తీర్ణత 67 శాతం ఉన్నట్లు మండల విద్యాశాఖ తెలిపింది. మండలంలో 13 ప్రభుత్వ రంగ పాఠశాలలు, 4 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 2022-23 సంవత్సరంకు గాను 692 మంది పరీక్షలు రాయగా 495 మంది ఉత్తీర్ణత సాదించారు. కందుకూరు బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పూజశ్రీ, నేదునూరు అదర్షపాఠశాలకు చెందిన కుమ్మరి వర్ష 9.7 జిపిఎ సాదించారు. మొత్తంగా పదవతరగతి ఉత్తీర్ణతలో బాలురకన్నా బాలికలదే ఉత్తీర్ణతా శాతం అదికంగా ఉన్నట్లు తెలిపారు.

10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన గురుకుల పాఠశాల విద్యార్థులు

మొయినాబాద్, మే 10, ప్రభాతవార్త :

మట్టిలో మాణిక్యాలవలే, విద్యారంగంలో ప్రైవేటు పాఠశాలలకు ఏ మాత్రం తగ్గకుండా వాటికంటే దీటుగా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రభుత్వ పాఠశాల విద్యాలయాలు, ముళ్ల పోదల నుండి మల్లెపువ్వాలు పూసినట్టు, గురుకుల విద్యార్థులు, విద్యారంగంలో ముందుకు సాగుతున్నారు, తెలంగాణ రాష్ట్రంలోని 2023 వ సంవత్సర 10వ తరగతి ఫలితాలు విడుదలయ్యాయి, ఫలితాల్లో మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి శశికిరణ్ కు 10/10 మార్కులను సాధించి రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతీభను కనబరిచాడు, ఈ సందర్భంగా వారు వార్త పత్రికతో మాట్లాడుతూ అంతమాత్రమే కాకుండా, పాఠశాలలోని అందరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని, మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గురుకుల పాఠశాలలోని 2022,23 వ సంవత్సరానికి విద్యార్థుల మొత్తం 74 మంది పరీక్ష రాయగా అందులో 72 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు, మొత్తంగా 96 శాతం ఉతీర్ణత రావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ వై. సత్యనారయణ, సంతోషం వ్యక్తం చేశారు, 10/10 మార్కులు సాధించిన శశికిరణ్ను ప్రత్యేకంగ అభినందించారు, ప్రభుత్వ సహకారంతో గురుకుల పాఠశాలల్లో మంచి నాన్యమైన విధ్యాభోధనలు అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు, ప్రత్యేకంగా విద్యార్థిని గురుకులాల కార్యదర్శి రోనాల్డ్ రోస్ అభినందించారు, అదే విధంగా పాఠశాల మొత్తంగా మంచి ఉతీర్ణతను తీసుకురావడానికి కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు, రాష్ట్ర వ్యాప్తంగా మంచి ర్యాంక్ సాధించి, మొయినాబాద్, మండలానికి మంచి పేరుతెచ్చిన శశికుమార్ పట్ల పలువురు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

మండలంలోని చిల్కూర్ గురుకుల పాఠశాల

మండలంలోని శంకర్పల్లి గురుకుల బాలికల పాఠశాలలో 96 శాతం ఉతీర్ణత

మొయినాబాద్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్న తెలంగాన సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2023 సంవత్సరం 10వ తరగతి విద్యార్థినీలు మంచి ఫలితాలను సాధించారు, మొత్తంగా పాఠశాలలోని 78 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 75 మంది విద్యార్థులు మంచి అత్యుత్తమ ఫలితాలను సాధించారు, మొత్తం ఉతీర్ణత శాతం 96 శాతంగా ఉంది, ఇందులో మంచి ప్రతీభను కనబర్చిన విద్యార్థినీలు, ఎ.స్మరితి 10/9.5, బి.స్పంధన 10/9.3, నవ్యశ్రీ 9.3, వై. గౌతమి 9.2 గ్రేడ్ను సాధించారు, విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల ప్రన్సిపాల్ జయమ్మ, మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు, వారి పాఠశాల యొక్క ఉతీర్ణత పట్ల, సంతోషం వ్యక్తం చేశారు.

ఆమనగల్లులో వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న టీడీపీ నేత యాదిలాల్

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతు కష్టాలు

ఆమనగల్లు, మే10, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి చూపడంతోనే నేడు రైతుకు కష్టాలు ఎదురౌతున్నాయని టీడీపీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జీ, ప్రముఖ న్యాయవాది అండేకర్ యాదిలాల్ అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలు రైతుకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తలేవని, కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు లేక రైతు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం టీడీపీ నేత యాదిలాల్ సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులు, కష్టాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నా ప్రభుత్వం ఎందుకు సరైన వసతులు కల్పించడంలేదని, ధాన్యం తడిసి మొలకెత్తుతున్న ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. విక్రయించడానికి తెచ్చిన ధాన్యం వర్షాల నుండి కాపాడుకోవడానికి రైతు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు పేరుతో మిల్లర్లు దోపిడి చేస్తున్నారని, నిలువలు పేరుకుపోతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం రైతుకు శాపంగా మారిందన్నారు. అందుకే తక్కువ ధరకు రైతు తమ ధాన్యం అమ్ముకుంటున్నారని యాదిలాల్ ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించి మద్దతు ధరలు లభించేలా చర్యలు చేపట్టాలని యాదిలాల్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటనలకు పోకడలకు పొంతన లేకుండా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఖాదర్, వెంకటేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి మే10,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాలలో భాగంగా గణపతిపూజ,గోపుపూజ,స్వస్తి వాచక,రక్షాబంధనము,ఆచార్యది,పృథ్వి గ్గరణము,పంచగవ్య ప్రశాణం,దీక్ష దారణ,త్యాగశాల ప్రవేశం,షోడశ స్తంభ పూజ, నాంది అఖండ దీపారాధన,కర్కరిష్టాపన,యోగిని వాస్తు,క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్రాది,మంటపరాధన,మూలమంత్ర జపములు,అగ్నిమతనము,అగ్ని ప్రతి ష్ట,అంకురార్పణ,జలాధివాసం,ప్రదోష పూజ,మంగళహారతి, మంత్రపుష్పం, వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మంజుల దంపతులు పూజలు నిర్వహించారు.మూడు రోజుల పాటు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ దయానంద్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు.ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ లలిత జ్యోతయ్య, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,ఎంపిటిసి హేమరాజ్,

రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పద్మ నరసింహ,ఉప సర్పంచ్ పద్మ అనీల్, డైరెక్టర్లు శేఖర్ యాదవ్,ఉప్పల అఖిల్,అనిల్,అర్చకులు నరసింహ శర్మ,మురళీ కృష్ణ,శర్మ నాయకులు,తిరుపతి ముదిరాజ్,తుమ్మ నరసింహ,విట్టల్,పెరుమాండ్ల యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

శంకర్పల్లి మండలంలో 10వ తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాల ప్రభంజనం

శంకర్పల్లి మే, 10, ప్రభాతవార్త :

బుధవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన 10 తరగతి ఫలితాల్లో శంకరపల్లి మండలంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతీభను చాటి, ప్రభంజనం సృష్టించారు, ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ దివ్య మాట్లాడుతూ శంకర్పల్లి మండలంలో మా పాఠశాలలో మంచి ర్యాంకులను మా విద్యార్థులు తీసుకోచ్చినందుకు చాల సంతోషంగా ఉందన్నారు, విద్యార్తులకు మంచి నాన్యామైన విద్యాను అందించి, మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో భోదనలు చేయడం ద్వార మంచి ఫలితాలను సాధించామని తెలిపారు, 100 శాతం ఉతీర్ణులు కావడం పట్ల ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు, ప్రిన్సిపాల్ దివ్య మొత్తంగా పాఠశాలలోని చార్మిని అనే విద్యార్థిని 10/10 శాతం గ్రెడ్ను సాధించి పాఠశాలలో టాపర్గా నిలిచిందన్నారు, చార్మినికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,మంచి అత్యుత్తమ ఇంకా మండ ల స్థాయిలో ప్రతీభ కనబరిచిన, అనీల్ కుమార్ 9.8/10, స్ఫూర్తి 9.5, తేజస్వి ని, 9.5, తరుణాభ్యేగం 9.5 గా నిలిచి మండల స్థాయిలో మంచి ఫలితాలను సాధించినందుకుగాను వారిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

దెబ్బతిన్న మేడిపల్లి - నానక్నగర్ తాడిపత్రి రహదారి

దెబ్బతిన్న రహదారి దృశ్యం

యాచారం, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని మేడిపల్లి నుండి నానక్నగర్, తాడిపత్రి గ్రామాలకు వెళ్లే దారిలో గత సంవత్సరం కురిసిన భారీ కల్వర్టు, రహదారి కొట్టుకుపోయాయి. సంవత్సర కాలంగా సంబంధిత ఆర్అండ్బి అధికారులు పట్టించుకోవడం లేదని, మళ్లీ వర్షాలు కురిస్తే కల్వర్టు, రహదారి పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలియిపోయే ప్రమాదం ఉందని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే సంబంధిత ఆర్అండ్బి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టి రహదారి, కల్వర్టు పునర్నిర్మించాలని దంతుక పెద్దయ్య కోరుతున్నారు.

పది ఫలితాల్లో మెరిసిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల బాలికలు

ఇబ్రహీంపట్నం, మే 10, ప్రభాతవార్త:

పదవ తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల బాలికలు ప్రభంజనం సృష్టించారు.మండలంలోని రాయపోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గోదల నిమ్మి,సాంఘీక సవక్షమ గురుకుల పాఠశాల విద్యార్థినీలు సిందూజ,వర్షితలు 10 జిపిఎ సాదించచి మండలంలోనే ముందంజలో ఉన్నారు.మండలంలోని పోచారం ప్రభుత్వ పాఠశాల వంద శాతం ఉత్తిర్ణతతో ముందజలో ఉంది.శేరిగూడ ప్రభుత్వ పాఠశాల,ఇబ్రహీంపట్నం బాలికల ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు చోప్పున 9.8 జిపిఎ సాదించారు.బొంగుళూర్ తెలంగాణ మోడల్ పాఠశాలలో ఇద్దరు,చర్లపటేల్గూడ,ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో ఇద్దరు చోప్పున 9.7 జిపిఎ సాదించారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 88శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతులయ్యారు.

సిఎం అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను ప్రకటించడం హర్షనీయం

ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకుంటున్న బిఎస్పి నాయకులు

ఇబ్రహీంపట్నం, మే 10. ప్రభాతవార్త:

బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ను తెంలంగాణ బరోస సభలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన ఆ పార్టీ అదినేత్రి మాయావతికి నియోజకవర్గ అధ్యక్షులు గ్యార మల్లేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బుదవారం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకోని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్ధార్ కార్యాలయం ఎదుట పదమూడు రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్యదర్శిలకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇసి మెంబర్ బోల్ల గణేష్,జిల్లా ఇంచార్జి గ్యార జగన్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు ధార యాదగిరి,రఘుపతి,శాంత తదితరులున్నారు.

15 నుంచి సిఎం కప్ క్రీడా పోటీలు

-క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే సిఎం కప్

-ఎంపిపి అనురాధరమేష్

పెద్దేముల్, మే 10, ప్రభాతవార్త:

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించేందుకు కేసిఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని యంపిపి టి.అనురాధ రమేష్ అన్నారు. బుదవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యంపిపి టి.అనురాధ, యంపిడిఓ లక్ష్మప్ప, మండల విద్యాదికారి వెంకటయ్య గౌడ్, ఎస్ఐ అన్వేష్రెడ్డి ,పీఈటీలతో చర్చించారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ ఈ నెల 15(సోమవారం) నుంచి 17వ తేది వరకు చీఫ్ మినిష్టర్ కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. క్రీడలలో భాగంగా వాలిబాల్, కబడ్డీ, ఖో-ఖో, పుట్బాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. పురుషులకు, మహీళలకు వెర్వేరుగా పోటీలు నిర్వహిస్తామని, 15 నుంచి 36 సంవత్సరాల వయసు గలవారు క్రీడలలో పాల్గొనాలని అన్నారు. క్రీడలను మండల స్థాయి కమిటి అధ్వర్యంలో పెద్దేముల్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గలవారు తమ టీము వివరాలను యంఆర్సి కార్యాలయంలో ఈ నెల 13వ తేది వరకు నమోదు చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న యంపిపి అనురాధరమేష్

కందుకూరు ఎంపిఓగా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణీ

కందుకూరు, మే 10, ప్రభాతవార్త: కందుకూరు ఎంపిఒ గా పి కళ్యాని బుదవారం పదవీ బాద్యతలు స్వీకరించారు. కళ్యాని జిల్లా పరిదిలోని ఫరూక్నగర్ మండలం నుండి ఇక్కడకు రాగా ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన విజయలక్ష్మి కొత్తూరు మండలానికి వెళ్లారు.

నందిగామలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

-ఎమ్మెల్యేను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

నందిగామ వద్ద ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచ్ ,తదితరులు

నందిగామ మే10,ప్రభాతవార్త :

నందిగామ మండలంలోని అన్ని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బుధవారం సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 44వ బైపాస్ జాతీయ రహదారి నందిగామ వద్ద అన్ని గ్రామాల సర్పంచ్లు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పూలబోకేలు ఇచ్చి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం షాద్నగర్లో నిర్వహించని మేగా రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో తరలివెళ్లారు.ఈ వేడుకల్లో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,చేగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్ ,సీనియర్ నేతలు తాండ్ర గోపాల్ రెడ్డి,విక్రం శర్మ,సర్పంచ్లు జెట్టకుమార్ ,గొవింద్ అశోక్ ,స్వామి జెట్టావత్ రాజు నాయక్,ఎనుగొండ రమేష్ గౌడ్,చంద్రారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కిషన్ నాయక్,గోపాల్ నాయక్,గోవు నర్సింలు యాదవ్,ఆవుల ఆంజనేయులు,నేరెళ్ల బాల్ రెడ్డి,ఈశ్వర్, తుప్పుడు నర్సింలు,ఎండి రియాజ్,ఇసాక్,కొర్న నర్సింలు,పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కందుకూరు, మే 10, ప్రభాతవార్త:

సిఎం సహాయనిది పేదలకు బరోసాను అందిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు జెడిపిటిసి పేర్కొన్నారు. బుదవారం ఎంపిడిఓ కార్యాలయంలోని తన చాంబర్లో సరస్వతి గూడ గ్రామానికి చెందిన కె శంకర్, కె రాములుకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్తానిక ప్రజా ప్రతినిదులు సర్పంచ్ రాములు, ఎంపిటిసి యాదయ్య, పిఎసిఎస్ వైస్ చేర్మెన్ జి విజయేందర్రెడ్డి లతో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అనారోగ్య సమస్యలతో బాదపడుతు వైద్యానికి పెద్దమొత్తంలో ఖర్చు అయిన వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా కొంతవరకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత సిఎంఆర్ఎఫ్ లబ్దిదారుల సంఖ్య పెరిగిపొయిందని ప్రజలు ఈ అవకాశాన్ని బాగా ఉపయోగించు కుంటున్నారని తెలిపారు. పేద ప్రజలకు మంచి అవకాశమని సకాలంలో స్పందించి ఈ అవకాశాన్ని అవుసరమైన వారు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటి చేర్మెన్ యస్ సురేందర్రెడ్డి,దేశంక్రిష్ణారెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

బెస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానం

విద్యార్థులను సన్మానిస్తున్న స్థానికులు

శంషాబాద్ మే10 ప్రభాతవార్త :

పదవతరగతిలో 9.5 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకులు పొందిన తొండుపల్లికి చెందిన మంద పావనిని స్థానికులు బుధవారం ఘనంగా సన్మానించారు.తొండుపల్లి గ్రామానికి చెందని పావన్ శివాజీ విద్యాపీఠ్ స్కూల్లో చదువుతూ పదవ తరగతి పరీక్షలు రాసింది.ఆమెకు 9.5 మార్కులు రావడంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బక్క రత్నం విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ హరిప్రసాద్ను శాలువా పూలమాలలతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు బక్క శ్రీకాంత్,ఎంఆర్పిఎస్ జిల్లా నాయకుడు రాచమల్ల నరిసింహ,మంద రవి,బక్క శివ రాజు,పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన మొండిగౌరెల్లి మాజీ సర్పంచ్ నర్సింహయ్య యాదవ్



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్తో మాజీ సర్పంచ్ నక్క నర్సింహ యాదవ్

యాచారం, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు నక్క నర్సింహయ్యయాదవ్ బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి చింతకింది చక్రపాణి, మండల అధ్యక్షుడు గౌర నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి జోగు కృష్ణ, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు జక్క రాంరెడ్డి, ఉపసర్పంచ్ నక్క మహేందర్ యాదవ్, కొండాపురం యాదయ్య, నారిమల్ల యాదయ్య, దేవరకొండ యాదయ్య, నర్రె యాదగిరి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి

ఆమనగల్లు, మే10, ప్రభాతవార్త:

ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్

గ్రామాభివృద్ధికి అడ్డుపడుతున్న పంచాయతీ సభ్యులపై కలెక్టర్‌కు ఫిర్యాదు

శంషాబాద్ మే9,ప్రభాతవార్త :
మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీ సభ్యులు పలువురు గ్రామ అభివృద్ధికి అడ్డంకి సృష్టిస్తూ గ్రామంలో భూములు ఖరీదు చేసిన వారిని బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని సర్పంచ్‌తో పాటు పలువురు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయతీ అధికారి స్థానిక ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,ఎంపిడివోకు ఫిర్యాదు చేశారు.మంగళవారం శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మదనపల్లి కొత్త తండా సర్పంచన దేవా నాయక్ ,పాలమాకుల సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్య,శ్రీనివాస్ నాయక్,సోమ్లా నాయక్,తుల్జా నాయక్ ఫీర్యాదు చేశారు.గ్రామపంచాయతీ సభ్యులు బధ్య,లక్ష్మణ్,బుజ్జి,వాలి,గోపాల్,రాందాస్ ,సునీత గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండా ఆడుకుంటున్నారని ఫీర్యాదు చేశారు. గ్రామంలో ఎవరైనా భూములు కొన్న ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వారిని బెదిరిస్తూ డబ్బులు ఇవాల్సిందిగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని వారు ఆరోపించారు.దాతలు గ్రామపంచాయతీకి నిధులు ఇస్తే పంచాయతీకి ఇవ్వాల్సిన అవసరం లేదని మాకు డబ్బులు ఇవ్వాలని దాతలను బెదిరిస్తున్నారని ఫీర్యాదుల పేర్కొన్నారు.గత కొంతకాలంగా ఇదే పనిగా బెదిరింపులకు పాల్పడుతున్న వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ దేవా నాయక్,తదితరులు ఫీర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

నందిగామలో చీఫ్ మినిస్టర్ కప్ టోర్నమెంట్

-యువతి యువకులు క్రీడల్లో పాల్గొన్నాలని ఎంపిపి పిలుపు

నందిగామ మే9,ప్రభాతవార్త : నందిగామ మండలంలో ఈనెల 15వ తేది నుండి 17వ తేది వరకు చీఫ్ మినిస్టర్ కప్ 2023 టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ఎం.ప్రియాంక శివశంకర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.15 సంవత్సరాల నుండి 38 సంవత్సరాల యువతి యువకులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన వచ్చన్నారు. ఇందులో 100మిటర్ల రన్నింగ్,400 మీటర్ల రన్నింగ్ పుట్‌బాల్,పురుషుల విభాగంలో కబడ్డీ,మహిళలు ,పురుషులు,ఖో ఖో మహిళలు పురుషులు,వాలిబాల్ (మహిళలు,పురుషులు పాల్గొన్నవచ్చని,ఆసక్తి గల వారందరూ గ్రామాల వారీగా ఆధార్ కార్డు మరియు పాస్‌పోర్టు ఫోటోతో నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13వ తేది సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.అదేవిదంగా క్రీడల్లో పాల్గొదలచిన వారి పేర్లను ఈ నెల 14న డ్రా ద్వారా ఎంపిక చేస్తారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో స్నేహ పూరిత వాతావరణాన్ని ఐక్యతను పెంపొందించే దిశగా ప్రభుత్వం తలపెట్టిన ఈ టోర్నమెంట్‌లో గ్రామీణులు అందరూ పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అనుమతులు లేకుండా దీక్ష చేపడితే చర్యలు : ఎస్ఐ అన్వేష్‌రెడ్డి

తట్టెపల్లి వద్ద టెంట్‌ను తొలగిస్తున్న పోలీసులు

పెద్దేముల్, మే 9, ప్రభాతవార్త: అనుమతులు లేకుండా దీక్ష చేపడితే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ అన్వేష్‌రెడ్డి హెచ్చరించారు. గత 32 రోజులుగా మండల సాధన కోసం పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేసిన సంగతి విదితమే. మండల సాధన కోసం దీక్ష చేస్తున్న 25 మందిని అరెస్టు చేసి అనంతరం విడుదల చేసిన సంగతి తెలిసిందే, అనుమతులు ఉంటేనే దీక్షను చేపట్టాలని మండల సాధన సమితి సభ్యులకు పోలీసులు సూచించారు. కాగా మంగళవారం తట్టెపల్లి చౌరాస్తాలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు, మండల సాధన సమితి సభ్యులు దీక్ష స్థలం వద్దకు చేరుకోగానే పోలీసులు మోహరించారు. మండల సాధన సమితి సభ్యులు ఏర్పాటు చేసుకున్న టెంట్‌ను పోలీసులు తొలగించారు. అనుమతులు ఉంటేనే దీక్ష చేపట్టాలని, లేనిచో చర్యలు తప్పవని ఎస్ఐ అన్వేష్‌రెడ్డి హెచ్చరించారు.

అంధత్వ రహిత రాష్ట్రంగా చేయడమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యం

-కంటి వెలుగు వైద్యశిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పిటిసి జంగారెడ్డి

కందుకూరు, మే 9, ప్రభాతవార్త:
అందత్వ రహిత రాష్ట్రంగా చేయడమే కంటివెలుగు కార్యక్రమ ఉద్దేశమని ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కోన్నారు. ఎంపిపి మంద జ్యోతిపాండుతో కలిసి మంగళవారం మండల పరిదిలోని గూడూరు, మురళీనగర్ గ్రామాలలో కంటివెలుగు వైద్యశిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలతో కలిసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సర్వేంద్రియానాంన నయనం ప్రధానం అన్న అర్యోక్తి ఉన్నదన్నారు. కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే కంటిచూపు దెబ్బతినకుండా కాపాడుకొవచ్చన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామ గ్రామాన ఉచితంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తు అవుసరమైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కంటిఅద్దాలు, అవసరమైన వారికి అపరేషన్‌లు చేయించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారందరికి ఈ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపాయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమాలలో అయా గ్రామాల సర్పంచ్‌లు శ్రీలత శ్రీహరి, సోమ్లానాయక్, ఎంపిటిసిలు యెల్లారెడ్డి, లలితాకుమార్, అంజేయులు, రామకృష్ణ, రంగయ్య, కవితచ లక్ష్మమ్మ, కొర్విసురేందర్, అలి, పాండుగౌడ్, వెంకటేష్, ప్రకాష్‌రెడ్డి, హన్మంత్, నర్సింహ్మ, శకీల్, జైపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్యశిభిరాన్ని ప్రారంభించిన నాయకులు

రైతు సంక్షేమమే సిఎం కెసిఆర్ ప్రభుత్వ ధ్యేయం

-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, మే 9, ప్రభాతవార్త:
రైతు సంక్షేమమే సిఎం కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తాండూరు డిఎసిఎంఎస్ అధ్వర్యంలో మంగళవారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడలేవని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేసే భ్యాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని గుర్తుచేశారు. రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుభీమా,రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర పథకాలను ప్రవే శపెట్టిన ఘనత సిఎం కేసిఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి టి.అనురాధరమేష్, యంపిటీసీల ఫోరం రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేష్‌చారి,మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి,సీనియర్ నాయకులు రుక్మాపూర్, రమేష్, మారెపల్లి వెంకట్‌రెడ్డి,

మంబాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆర్.శ్రావన్, పాండు, చంద్రప్ప,గొవర్ధన్, నాయ కులు శిబ్లి, డివై ప్రసాద్, హన్మాపూర్ వెంకట్, ఇబ్రాహీం, రైతులు ప్రకాశం, కుర్వ వెంకటయ్య, ధన్‌రాజ్, శివారెడ్డి, రాములు, తాడి అంజి, పల్లె అంబరయ్య, యేసు, తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, అర్ఐ రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్, డిసిఎంఎస్ ఇంచార్జ్ సలాంపాష తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

హెల్మెట్‌పై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రవిగౌడ్

కొడంగల్,మే 9ప్రభాతవార్త
ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై రవిగౌడ్ వాహనదారులకు అవగాహన కల్పించారు. మంగళవారం మండల పరిధిలోని ప్యాలమద్ది స్టేజీ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న 45 వాహనాలను నిలిపి వాహనదారులతో సమావేశం ఏర్పాటు చేసి హెల్మెట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించడం బాధ్యతగా గుర్తించాలన్నారు. హెల్మెట్ ధరించక పోవడంతో రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది మత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం సంభంవించినా హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందన్నారు,అలాగే ర్యాష్ డ్రైవింగ్ చేయడం,ట్రిపుల్ రైడింగ్ చేయడం,మద్యం సేవించి వాహనాలు నడుపడం,మైనర్‌లు వాహనాలు నడుపడం చట్టరీత్యా నేరమన్నారు.వాహనాలు నడిపే సమయంలో రోడ్డు ప్రయాణిస్తున్న సమయంలో వాహనానికి సంభందించిన ఆర్సీ,డ్రైవింగ్ లైసన్స్,ఇన్సూరెన్ పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.హెల్మెట్‌లు ఉన్నా వాటిని ధరించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడుపడం సరికాదన్నారు.ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే జరిమానాలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.కనీసం తమ కుటుంబ సభ్యులు,భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకొని రోడ్డుపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శివ రాంగౌడ్,పోలీసు సిబ్బంది హరిలాల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హైఓల్టేజీతో కాలిపోయిన గృహోపకరణాలు

-విద్యుత్ అధికరుల నిర్లక్ష్యమంటున్న బాధితులు

తాండూరు, మే 9, ప్రభాతవార్త :
విద్యుత్ సరఫరాలో ఏర్పడిన హై ఓల్టేజీ కారణంగా గృహోపకరణాలు కాలిపోయాయి. వికారాబాద్ జిల్లా తాండూరులో చోటుచేసుకుంది. హై ఓల్టేజీ కారణంగా ఏకంగా సుమారు 50వరకు ఇళ్లలో లక్షల విలువైన వస్తువులు కాలిపోయాయి. ఇందుకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి రోడ్డు పాండురంగ దేవాలయం సమీపంలోని శాంతప్ప కాలనీలో గత కొంత కాలంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపం ద్వార కాలనీ వాసులు విద్యుత్ హై ఓల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నారు. సోమవారం రాత్రి విద్యుత్ సరఫరాలో హై ఓల్టేజీ రావడంతో సుమారు 50 ఇళ్లలో లక్షల విలువైన టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్, ఏయిర్ కండిషనర్, కూలర్‌లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయి. అయితే, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే హై ఓల్టేజీతో గృహోపకరణాలు కాలిపోయి తీవ్ర నష్టం జరిగిందని స్థానికులు విద్యుత్ అధికారులపై మండిపడుతున్నారు. కాలనీలో విద్యుత్ సరఫరాలో ఏర్పడిన హై ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. మరోవైపు విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి పరిశీలించేందకు వెళ్లగా స్థానికులు వారిపై

విద్యుత్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసినప్పుడు అధజకారులు స్పందించి ఉంటే ఇంత నష్టం జరగిఉండేది కాదని, తమకు జరిగిన నష్టానికి విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

ధాన్యం సేకరణను పకడ్బంధీగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
వరి ధాన్యం సేకరణను పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం వరి ధాన్యం కొనుగోలు ,ముఖ్యమంత్రి కప్ -2023, రెండో విడత గొర్రెల పంపిణీ,గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు,మన ఊరు-మనబడి, తాగునీటి చెక్‌డ్యాముల నిర్వహణ పనులతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిడివోలు,ఎంపివోలు,ఏపివోలు,విద్యుత్ ,మిషన్ భగీరథ,పంచాయతీరాజ్ ,ఆర్‌అండ్ బి ఇంజనీరింగ్ విభాగాల డిఈ,ఏఈలతో జిల్లా కలెక్టర్ వీడీయో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వరి ధాన్యం సేకరణ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ అశోక్ కుమార్,జడ్పిసీఈవో జానకి రెడ్డి,డిఈఓ రేణుకాదేవి,డిపిఓ తరుణ్ కుమార్,జిల్లా పౌరసరఫరాల మేనేజర్ విమల, డిఎంహెచ్ఓ పాల్వన్ కుమార్,పంచాయతీ రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి,పశుసంవర్ధకశాఖ అధికారి అనిల్ కుమార్,డివైఎస్ఓ హనుమంతరావు,మిషన్ భగీరథ ఇఇ శ్రీనివాస్ బాబు, ఇరిగేషన్ ఇఇ రేణుక దేవి,విద్యుత్ శాఖ ఎస్ఈ జయరాజు,ఈడబ్ల్యుఐడిసి డిఈ ఖలీం, డిప్యూటీ డిఆర్‌డిఓ స్టీవెన్ నిల్,తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

-కెఎన్‌పిఎస్ నాయకులు కొత్తూర్ చంద్రయ్య

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు.

బొంరాస్‌పేట్,మే9,ప్రభాతవార్త ః
వికారాబాద్ జిల్లా హకీంపేట్ గ్రామంలో బొడ్రాయి పండుగలో దళితులపై దాడి చేసినఅగ్రకుల మతోన్మాద శక్తులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కోత్తూర్ లక్ష్మయ్య,సిఐటీయు నాయకులు బుస్సంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు ప్రజాకళ మండలి నాయకులు,వివిధ సంఘల నాయకులు హకీంపేట్ గ్రామానికి వెళ్లి మాట్లాడటం జరిగిందన్నారు.దళితులు దేవాలయం ప్రవేశం చేయడం ఈ ప్రవేశంను తట్టుకోలేని అగ్రకుల భావజాలపరులు దేవాలయాన్ని బ్రహ్మణ పూజారులచే శుద్ధి చేయించడం జరిగిందన్నారు.దేవాలయప్రవేశం చేసిన దళితులపై కక్షగట్టుకొని దళితవాడపై దాడిచేయడం జరిగిందన్నారు.ఈ విషయంలో నిందితులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపి విచారణ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో దళిత,ప్రజాసంఘాల ఐక్యవేదిక తరపున కుల నిర్మూలన పోరాట సమితి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత,ప్రజసంఘాలు నాయకులు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు మూల పురుషుడు రాణా ప్రతాప్

రాణా ప్రతాప్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సబ్యులు

కుల్కచర్ల మే09; ప్రభాతవార్త :
హిందూ ధర్మ పరిరక్షణకు నడుంబిగించిన యోధుడు రాణా ప్రతాప్ అని రాణా ప్రతాప్ యువజన సంఘ ఉపాధ్యక్షుడు మాలె చెన్నయ్య,సలహాదారు పర్స పురం వెంకట్రాములు అన్నారు.మంగళవారం రాణా ప్రతాప్ 482వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ రాణా ప్రతాప్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న గాదె మహిపాల్,చెలిమిల్ల చంద్రలింగంమాట్లాడుతూ వివిద రకాలుగా అప్పటి అక్బర్ రాజకాంక్ష చూపించినా తలవంచకుండా హిందూధర్మాన్ని కాపాడేందుకు కృషి చేశారని కొనియాడారు..డిల్లీ సుల్తానులతో యుద్దానికి సై అని 8వేల సైన్యంతో 60వేల మొగల్ సైన్యాన్ని చీల్చి చెండాడిన వీరుడు మహారాణా అని అన్నారు.హిందూ రాజుల చరిత్రను భావి తరాలకు అందకుండా అప్పటి రాజులు మరుగున పడేశారని వాటిని బయటికి తీసుకువచ్చి హిందూ జాతికి అంకితం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారు నీరటి కర్నయ్య,పగిడాల రాములు, ఏదుల సత్యయ్య గౌడ్,బాలకృష్ణ,గుడల యాదయ్య,గండి గోపాల్,ఊటుపల్లి మహిపాల్,చెవుల సత్యం,కాటన్‌పల్లి మదు,చాకలి రాములు,ఉప్పల నర్సిములు,చాకలి గోపాల్,పిట్ల నరేష్,పిట్ల ముఖేష్,గుడిసె అంజిలయ్య,ఊడిగి నర్సిములు,పిట్ల నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

-బీఆర్ఎస్ యువ నాయకులు వడ్ల నందు

వికారాబాద్, మే 9, ప్రభాతవార్త:
అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ యువ నాయకులు, వడ్ల నందు ఫౌండేషన్ వ్యవస్థాపకులు వడ్ల నందు అన్నారు. మంగళకవారం మండల పరిధిలోని ఎర్రవల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి పౌరుడు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, నర్సిములు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న వడ్ల నందు

నీటి సరఫరా వాల్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

-నల్ల ఎఫ్‌సివిలు తీయరాదు

-వికారాబాద్ డిఎల్పిఓ అనిత

నాగసముద్రం గ్రామంలో మిషన్ భగిరథ నల్లలను పరిశీలిస్తున్న డిఎల్పిఓ అనిత

ధారుర్ మే9,ప్రభాతవార్త :
గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ డిఎల్పిఓ అనిత అన్నారు.ధారుర్ మండలంలోని నాగసముద్రం గ్రామంలోని మిషన్ భగీరథ నల్లాలు,ట్యాంక్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా,నీటి సరఫరా చేసే నల్లాలకు ఫ్లో కంట్రోల్ వాల్స్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.గ్రామంలో పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు అన్నారు.గ్రామంలో 150ఇండ్లకు సరఫరా చేసే నల్లాలు సిసి రోడ్ల కింద ఉన్నాయని,మిషన్ భగీరథ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రణాళిక లేకుండా మిషన్ భగీరథ పైపులను వేయడం వల్ల నీటి సరఫరా రెండు వార్డులకు అంతరాయం ఏర్పడుతుందని డిఎల్పీఓ దృష్టికి సర్పంచ్ తీసుకువచ్చారు.గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లను ప్రజలందరికీ అందేలా ప్రజాప్రతినిధులు అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా,ఏఈ రవి,కార్యదర్శి వినోద్ కుమార్,గ్రామ పంచాయతీ సిబ్బంది,పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

తాండూరు టౌన్ మే9,ప్రభాతవార్త :
జూనియర్ పంచాయతీ కార్యదర్శులని పర్మినెంట్ చేయకుండా వారి ఉద్యమాన్ని అణచివేసి ధోరణి బిఆర్ఎస్ పార్టీ మానుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం తాండూరు సిపిఎం నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ...రాష్ట్రం ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెను బిఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కుట్రలు కుతంత్రాలు చేస్తూ ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించడం సిగ్గుచేటు అని అన్నారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే పర్మినెంట్ చేయాలని అదేవిధంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులని ఉద్యోగాల నుండి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేయడం చాలా దుర్మర్గం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యమాన్ని అణచివేసే దోరణి మానుకోవాలని వెంటనే పంచాయతీ కార్యదర్శుల డిమాడ్‌లను అమలు చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.అదే విధంగా పెద్దేముల్ మండల కేంద్రంలో తాటిపల్లిని మండల కేంద్రం చేయాలని అనేక రోజులుగా డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తున్న మండల సాధన కమిటీ సభ్యులను అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి అధికార దుర్వినియో గానికి పాల్పడే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజలు గద్దె దింపాలని పిలుపునిచ్చారు.

గ్రామ పరిశుభ్రతపై స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన ర్యాలీ

అవుశాపూర్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సర్పంచ్ కావేరితో పాటు తదితరులు.

ఘటకేసర్ రూరల్, మే 9, ప్రభాతవార్త:
గ్రామ పరిశుభ్రతకు గ్రామస్తులు సహకరించాలని ఎంపీడీవో వై. అరుణ అన్నారు. ఘటకేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో మంగళ వారం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి అధ్యక్షతన స్వచ్ఛ సర్వేక్షణ్ సభ్యులతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో విచ్చేసి మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు గ్రామస్తులు తమ ఇంటి నుండి వెలువడే చెత్తను పంచాయతీ చెత్తబండిలోనే వేయాలని కోరారు. గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, స్వచ్ఛ సర్వేక్షణ్ సభ్యులు తౌర్య నాయక్, ఎస్‌హెచ్‌జీ సభ్యుడు ఆత్మరాం, మహిళా గ్రూపు అధ్యక్షురాలు జయశ్రీ, డీఆర్‌డీఏ సభ్యుడు శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు కవిత, సునీత, వార్డు సభ్యులు కొలిచెలిమి వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

రాంపల్లి బస్తీ దవఖానలో డయాగ్నస్టిక్ సెంటర్‌ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,మే9,ప్రభాతవార్తః
ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి బస్తీ దవఖానలో డయాగ్నస్టిక్ సెంటర్‌ని చైర్మన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ దవఖనకు వచ్చిన ప్రజలకు సరైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.అలాగే కరోనా కేసులు ఏమైనా వస్తున్నాయా అడిగి తెలుసుకున్నారు.బస్తీ దవఖాన ప్రాముఖ్యత ప్రజలందరూ తెలుసుకోవాలన్నారు.మెడికల్ ఆఫీసర్ కప్పల రేష్మ మాట్లాడుతూ దవఖానలో రోగులకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చికిత్స అందిస్తూ అన్ని రకాల వ్యాధులకు మందులు సరఫరా చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ